మెదడుకు మేత.. పదునెక్కేలా?

# కరెంట్ మీటర్

**1** మిస్ అమెరికా 2024 అందాల పోటీల్లో అగ్రరాజ్యం అందగత్తె కిరీటాన్ని దక్కించుకున్న అమెరికా వాయుసేన అధికారిణి?

**2** ఇంటర్‌నెట్ మూవీ డేటాబేస్ రేటింగ్స్ (ఐఎండీబీ)లో 9.2 పాయింట్లతో 2023లో అత్యధిక రేటింగ్ సాధించిన భారతీయ చిత్రంగా ఏ సినిమా రికార్డు సాధించింది? దీనికి 'ఓపెన్‌హైమర్' కంటే కూడా ఎక్కువ రేటింగ్ వచ్చింది.

**3** శత్రువులకు వణుకుపుట్టించే అత్యాధునిక రైఫిల్‌ను రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసింది. 4 కిలోల బరువు, 500 మీటర్ల రేంజి కలిగిన ఆ రైఫిల్ పేరేంటి?

**4** ప్రముఖ ఆహార, ప్రయాణ గైడ్ టేస్ట్ అట్లాస్ 2023-24 సంవత్సరాలకుగాను ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైనదిగా ఏ రకం బియ్యం మొదటి స్థానంలో నిలిచింది?

**5** రువాండా, నైజీరియా, కెన్యా, ఐర్లాండ్, శ్రీలంక క్రికెట్ జట్లపై టీ20 పోటీల్లో వరుసగా ఐదు అర్ధ సెంచరీలు చేసి, ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా అరుదైన రికార్డు సాధించిన జింబాబ్వే జట్టు సారథి?

**6** హిందుస్థానీ సంగీతానికి చెందిన రాగ, ఖయాల్, ఠుమ్రి, గజల్, భజన్, తరానా ప్రక్రియలను తన గళంలో పలికించిన ఓ ప్రసిద్ధ గాయని జనవరి 13న మరణించారు. సంగీత నాటక అకాడమీ, పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ పురస్కారాలను గెలుచుకున్న ఆ గాయని పేరు?

**7** ఎలిజబెత్ బోర్న్ రాజీనామా చేయడంతో, ఫ్రాన్స్ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఓ 34 ఏండ్ల యువకుడిని ప్రధానిగా నియమించాడు. ఫ్రాన్స్ ప్రధానమంత్రిగా నియమితుడైన అతిపిన్న వయస్కుడుగా వార్తల్లో నిలిచిన ఆ యువ నాయకుడి పేరు?

**8** భూమ్మీద అతి ఎత్తయిన భవనం అనగానే దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా గుర్తుకువస్తుంది. సౌదీ అరేబియాలో వెయ్యి మీటర్ల ఎత్తుతో బుర్జ్ ఖలీఫాను మించిన ఆకాశ హర్మ్యాన్ని నిర్మించనున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ భవనం ఏది?

**9** భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ-ఎఫ్ఎస్ఎస్ఏఐ ఇటీవల తెలంగాణకు చెందిన ఏ దేవాలయాలకు నైవేద్యం, అన్న ప్రసాదాలకు నాణ్యతకు సంబంధించి బ్లిస్‌ఫుల్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్- భోగ్ సర్టిఫికెట్ అందించింది?

**10** ఇటీవల తైవాన్ దేశంలో ఎన్నికలు జరిగాయి. డెమొక్రాటిక్ ప్రోగ్రెసివ్ ఫోరం పార్టీ మూడోసారి విజయం సాధించింది. ఈ క్రమంలో తైవాన్ అధ్యక్షుడుగా ఎన్నికైన చైనా వ్యతిరేక నాయకుడు ఎవరు?













## జవాబులు

1. మాడిసన్ మార్ష్ (22 ఏండ్లు)
2. విధు వినోద్ చోప్రా దర్శకత్వంలో వచ్చిన 'ట్వెల్త్ ఫెయిల్'
3. ఉగ్రం
4. భారత్‌లో పండించే బాస్మతి బియ్యం
5. సికందర్ రజా
6. డాక్టర్ ప్రభా ఆత్రే
7. గాబ్రియల్ అటల్
8. జెద్దా టవర్స్, జెద్దాలో నిర్మించనున్నారు.
9. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి, వర్గల్ విద్యా సరస్వతి ఆలయాలు
10. విలియం లాయ్ చింగ్- టే